21

# 2 పేతురు, యూదా: విశ్వాసము నిమిత్తము పోరాడుట!

**శీర్షికలు**

రెండవ పేతురు, యూదా రచయితల పేర్లుతోనే పిలువబడ్డాయి. పేతురు బాగుగా ఎరుకైన వ్యక్తియే. "యాకోబు సహోదరుడైన యూదా" అంతగా తెలియబడిన వ్యక్తి కాదు. ఇతడు యేసు యొక్క సహోదరులలో ఒకడు (మత్తయి 13:55, 56; యాకోబు: "అనుభవపూర్వకమైన క్రైస్తవ్యం" నోట్సు చూడు) ఈ రెండు రచనల ప్రామాణికత్వం ప్రశ్నించబడింది; కాని వెలుపల, లోపల ఉన్న సాక్షాధారాలు వీటి నిజత్వానికి రుజువుగా ఉన్నాయి.

**పూర్వ చరిత్ర**

2 పేతురు 3:1లో, "ప్రియులారా, యీ రెండవ పత్రిక మీకిప్పుడు వ్రాయుచున్నాను. ..." నీరో క్రైస్తవులను హింసింపనారంభించిన క్రీ.శ. 64 తరువాత తొలి పత్రిక వ్రాయ బడినట్టయితే – క్రీ.శ. 65–67 ప్రాంతంలో పేతురు చనిపోయి ఉన్నట్టయితే (1 పేతురు: "సగౌరవంగా శ్రమననుభవించుట" వ్యాసపు నోట్సు చూడు) – మొదటి పత్రిక వ్రాసిన కొద్ది కాలంలోనే ఈ రెండవ పత్రికను వ్రాసియుండవచ్చు. రెండు ఉత్తరాలు ఒకదానికొకటి అనుబంధంగా ఉంటాయి: మొదటి పత్రిక సంఘం మీద వెలుపటినుండి వచ్చే దాడులను (హింస) ఎదుర్కోడానికి వ్రాయబడింది; రెండవది లోపలనుండి (అబద్ధ బోధ) వచ్చే దాడులను ఎదుర్కోడానికి వ్రాయబడింది. 2 పేతురు 1:14, 15లో, తన మరణ కాలము సమీపించినదని, తాను వెడలిపోయిన తరువాత కూడ సహోదరులకు ఈ సంగతులు జ్ఞాపకం చేయడానికి వ్రాసినట్టు పేతురు తేటపరచుతున్నాడు.

యూదా యొక్క చిన్న పత్రిక 2 పేతురును పోలినది (2 పేతురు 2:1–3:3 మరియు యూదా 4–19ని గమనించు). "మనకందరికి కలిగెడు రక్షణను" గూర్చి యూదా వ్రాయాలనుకున్నాడు (3 వ.; 1 పేతురు 1:9, 10ని పోల్చి చూడు), కాని పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన "బోధ (విశ్వాసము) నిమిత్తము" వారు పోరాడవలెనని వారిని వేడుకొనుచు వ్రాయవలసి వచ్చెను (3 వ.). బహుశా యూదా పేతురు వ్రాసిన రెండవ పత్రిక యొక్క ప్రతిని చూచియుంటాడేమో, పేతురు హెచ్చరిక నిజమైయున్నట్టు అతడు గ్రహించియుంటాడు (17 వ.), అదే సందేశాన్ని తాను పని చేస్తున్నవారి మధ్యకు పంపనుద్దేశించినట్టున్నాడు. ఈ వృత్తాంతమే నిజమైయున్నట్టయితే, 60లకు చివరిలోనో 70లకు ఆరంభంలోనో యిది వ్రాయబడియుండవచ్చు. అది యెరూషలేమునుండే

కావచ్చు. పరిస్థితులను మనం కేవలం ఊహించగలం. అయితే గుర్తుంచుకొనవలసిన ప్రాముఖ్యమైన సంగతి ఏమంటే, పేతురు, యూదా అనే వారిద్దరు పరిశుద్ధాత్మచే నడిపింపబడ్డారు. ఈ హెచ్చరిక తిరిగి చెప్పవలసినంత ప్రాముఖ్యమైనదైనట్టు పరిశుద్ధాత్ముడు ఫీలయ్యాడు.

**అవుట్‌లైన్స్**

**2 పేతురు: "అబద్ధ బోధకుల విషయమై జాగ్రత్త!"**
వందన వచనము (1:1, 2).

I. అబద్ధ బోధకు వ్యతిరేకముగా భద్రత (1:3–21).
   A. జ్ఞానమందు ఎదుగుటలో కొనసాగు (3–11 వచనాలు).
   B. సత్యాన్ని గూర్చి గుర్తు చేయబడుతునే ఉండు (12–21 వచనాలు).

II. అబద్ధ బోధకు వ్యతిరేకముగా హెచ్చరిక (2).
   A. అబద్ధ బోధకులు ఉన్నారు (1–9 వచనాలు).
   B. అబద్ధ బోధకుల ఎక్స్‌ప్రెసన్ (10–16 వచనాలు).
   C. అబద్ధ బోధకుల అంతము (17–22 వచనాలు).

III. అబద్ధ బోధకుల మాదిరి (3).
   A. క్రీస్తు రెండవ రాకడ లేదనడం (1–13 వచనాలు).
   B. రెండవ రాకడ డిమాండ్స్: మనం బ్రతుకవలసిన తీరు (14–18 వచనాలు).

**యూదా: "విశ్వాసం నిమిత్తం పోరాడు."**

I. పరిచయం (1–4 వచనాలు).

II. హెచ్చరిక (5–16 వచనాలు).

III. మందలించుట (17–25 వచనాలు).

**2 పేతురు, యూదాల పత్రికలనుండి పాఠాలు**

ఒక్క సవాలు క్రైస్తవులందరికి సరిపోతుంది – నూతనంగా మారినవారికి, విశ్వాసంలో పరిపక్వమైనవారికి – ఈ మధ్యనుండేవారికందరికి. ఎదగడమనేదే ఆ సవాలు (2 పేతురు 1:5–7; 3:18). మనం ఆత్మ సంబంధంగా ఎక్కడ ఉన్నామనేది మనం ఎక్కడికి వెళ్లుతున్నాము అనేదానికంటే ప్రాముఖ్యమైనది కాదు.

సువార్త యొక్క మూల సూత్రాలతో "విసుగుచెందుతున్నట్టు" కొందరు క్రైస్తవులు ఫిర్యాదు చేస్తుంటారు: "మేమీ సంగతులు ముందుగానే విన్నాం!" మనం వీటిని అప్పుడప్పుడు ఎక్కువగా జ్ఞాపకం చేస్తూ ఉండాలి (2 పేతురు 1:12-15; 3:1). మనం జాగ్రత్తగా లేకపోయినట్టయితే, మహా గొప్ప పాత సత్యాలను ఎరుగని తరాన్ని మనం పెంచుతాం. ఎందుకంటే, మన సువార్తికులు, ఉపదేశకులు మనకు "ఏదో యొక క్రొత్త సంగతి" చెప్పాలని మనం తలంచుతాం (అపొస్తలుల కార్యములు 17:21).

అబద్ధ బోధకులు యింకా విస్తరించుతున్నారు; దాన్ని ఎన్నడూ సందేహించవద్దు. వారి గతి - వారిపట్ల మనం చూపవలసిన వైఖరి - ఒకే విధంగా నిలిచియుంటుంది. "విశ్వాసము నిమిత్తం పోరాడవలసియుంటుంది" (యూదా 1:3).

అప్రమాణిక యూదుల రెండు రచనలను యూదా సూచించినట్టు (9, 14, 15 వచనాలు) కొందరు అక్కర కనుపరుస్తున్నారు. పౌలు దైవ ప్రేరేపితం కాని మూలాలను అప్పుడప్పుడు ఎత్తి చూపాడు (అపొస్తలుల కార్యములు 17:28; 1 కొరింథీయులకు 15:33; తీతు 1:12). అయితే ఆ మూలాలలోని ప్రతిదానిని పేతురుగాని, యూదాగాని సమ్మతించినట్లు వారి ఉద్దేశం కానక్కరలేదు.

యూదా బహు మనోహరమైన దీవెనతో ముగించాడు (24, 25 వచనాలు).

---

## ఆ దినాన్ని మరువకు! (2 పేతురు 3)

జ్ఞాపకం ఎంత ప్రాముఖ్యమైనది! అపొస్తలులును, ప్రవక్తలును పలికిన మాటలకు సంబంధించి పేతురు తన పాఠకుల జ్ఞాపకాలను "రేపుతున్నాడు" (3:1, 2). ప్రత్యేకించి "ప్రభువు దినాన్ని" గూర్చి (3:10). తరచుగా పాత నిబంధనలో "ప్రభువు దినము" అనే ప్రయోగం ప్రజల, దేశముల మీద దేవుని తీర్పు యొక్క రాకను సూచించడానికి ఉపయోగించబడింది (యోవేలు గ్రంథాన్ని చూడు). క్రొత్త నిబంధనలో ఆఖరి తీర్పు దినాన్ని సూచించడానికి ఉపయోగించబడింది (1 కొరింథీయులకు 1:7, 8; 5:5; 2 కొరింథీయులకు 1:14; 2 థెస్సలొనీకయులకు 2:2; 2 పేతురు 3:10, 12).

మనం చూచే, వినే, తాకే, రుచి చూచేవాటితో చుట్టబడియుంటాం; "మహా గొప్ప దినం రానైయున్నదని" మనం గుర్తుంచుకోవాలి!

I. ఆ దినము యొక్క రుజువును గుర్తు చేసికో (3:1-9, 17).
   A. క్రీస్తు తిరిగి వస్తారనే సమాచారాన్ని అపహాసకులు (అబద్ధ బోధకులు 2వ అధ్యాయము) కాదంటారు (3, 4 వచనాలు).
      1. వాగ్దానం చేసిన నాటనుండి దీర్ఘ కాల ఆలస్యం.
         ఎ. క్రీస్తును, దేవదూతలును వాగ్దానం చేశారు (యోహాను 14:1నుండి.; అపొస్తలుల కార్యములు 1:11), అయితే 30 సంవత్సరాలుగా క్రీస్తు తిరిగి రాలేదు.
         బి. "వాగ్దానం చేసి *2000 సంవత్సరాలైయ్యింది*; అయితే ఆయన

యింకా తిరిగి రాలేదే!" అని నేడు ఎవరైనా అనవచ్చు.

2. లోకం కొనసాగుతున్నందున స్థిరంగాను, నిలకడగాను ఉన్న విశ్వం విపత్కర సంభవాలు లేనిదైయున్నట్టు గుప్తం చేయబడింది.

B. పేతురు దీనికి వ్యతిరేకంగా బదులిస్తున్నాడు (5–9 వచనాలు).

1. విపత్కరమైన సంఘటనలు సంభవించని "స్థిరమైన, నిశ్చలమైన" విశ్వం కాదిది.

ఎ. ఈ భూమి జలప్రళయంచే నాశనం చేయబడింది (6 వ.). "Flooded" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదంనుండి "cataclysm" అనే ఆంగ్ల పదం వచ్చింది. లోకం ఒకసారి నాశనం చేయబడింది; అది యింకోసారి కూడ జరుగుతుంది!

బి. ఈసారి అది అగ్నిచేత లయపరచబడుతుంది (7 వ.)! అణు యుగంలో, జనులు ఈ భావనను అపహసించలేరు. (నరుడు కాదు, దేవుడే "కొక్కెమును నొక్కుతాడు.")

2. సమయం గడిచింది గనుక వాగ్దానం తొలిగిపోయిందనేది వాస్తవం కాదు.

ఎ. మనవలె దేవుడు కాలంచే బంధింపబడినవాడు కాడు (8 వ.; కీర్తన 90:4 చూడు).

బి. ఆలస్యం నరజాతికి దేవుని వరం, మారుమనస్సు పొందడానికి గొప్ప అవకాశం (9 వ., 15 వ. చూడు). అందరు రక్షింపబడాలని దేవుడు కోరుతున్నాడు (యెహెజ్కేలు 18:23; రోమా 11:32; 1 తిమోతి 2:4)!

C. ఆ మహా దినం నిజంగా సంభవింపనైయుంది (10ఎ వ.)! నేడు దాన్ని కాదనే "నాగరికమైన" మనస్సులచేత తప్పు త్రోవకు నడిపించబడకు (17 వ.)!

II. ఆ దినపు వర్ణనను జ్ఞాపకముంచుకో (3:7, 10, 12, 13).

A. అది ఎదురు చూడనట్టు వస్తుంది: దొంగవలె (10ఎ వ.; మత్తయి 24:36, 43, 44; మార్కు 12:42; 1 థెస్సలొనీకయులకు 5:2, 3; ప్రకటన 3:3; 16:15 చూడు). క్రీస్తు రాకడకు తేదీలను ఏర్పరచేవారు ఎంత బుద్ధిహీనులు!

B. అది సాటిలేని వినాశన సమయం (10బి వ.; 7బి; మత్తయి 24:35 చూడు).

1. ఆకాశములు (సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు) మహా ధ్వనితో గతించిపోవును (12 వ. చూడు).

2. పంచభూతములు మిక్కటమైన వేంద్రముతో లయమైపోవును

(11ఎ వ.; 12 వ. చూడు).

3. భూమియు అందలి కృత్యములు (మనుష్య సాధనాలు మరియు సృష్టి) కాలిపోవును.

C. అది తీర్పు సమయమైయుంటుంది (7బి వ.)!

1. అపొస్తలుల కార్యములు 17:30, 31; హెబ్రీయులకు 9:27లను చదువు.

2. భక్తిహీనుల (the impenitent, 9 వ.) నాశనం (KJV: perdition). ఆత్మ సంబంధంగా వారు "నశింతురు" (9 వ.; 2 థెస్సలొనీకయులకు 1:8 చూడు).

D. సిద్ధపడినవారికైతే, అది "క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి" వచ్చునదైయుంటుంది (13 వ.; యెషయా 65:17 చూడు)!

1. నీతిమంతులు తమ నిత్యత్వాన్ని గడిపేది యిక్కడ – "ఈ క్రొత్త భూమి క్రొత్త ఆకాశము" అనేవి లేపబడిన ఆత్మ సంబంధమైన శరీరాలకు (1 కొరింథీయులకు 15), యేసు వాగ్దానం ప్రకారంగా (యోహాను 14:1నుండి.) వసతిని కల్పిస్తాయి. అక్కడ నీతి నివసిస్తుంది (ప్రకటన 21; 22).

2. కొందరికి అది సంతోషకరమైన దినం! ఇతరులకు మహా వేదనకరమైన దినం. అది నీకు ఎలాటిదైయుంటుందో?

III. ఆ దినంకొరకు సిద్ధపాటు అవసరమన్న సంగతి మరచిపోకు (3:11–14, 18).

A. రెండవ రాకడ అనే బైబిలు సిద్ధాంతం కేవలం దైవతత్వ శాస్త్ర సత్యం మాత్రమే కాదు; దాన్ని మనం నిజంగా నమ్మినట్టయితే, అది మన జీవితం మీద ఏ యితరమైన దానికంటెను ఎక్కువ ప్రభావం చూపుతుంది.

B. "మనం ఎలాటి ప్రజలమైయుండాలి?" (11 వ.).

1. పరిశుద్ధ జీవితాలు జీవించే దైవభక్తిగల జనులమైయుండాలి (11 వ.; 14 వ. చూడు), భక్తిహీనులకు భిన్నంగా (7 వ.).

2. ఎదురు చూస్తుండే (ప్రజలు) వ్యక్తులు (12–14ఎ వచనాలు).

ఎ. "ఎదురు చూచుచు" అంటే, "వేగిరముతో కనిపెట్టుతూ." (మనం ఆయన "ప్రత్యక్షతను అపేక్షించువారమైయుండాలి" 2 తిమోతి 4:8.)

బి. ప్రభువు రాకడకొరకు మొదటి శతాబ్దపు క్రైస్తవులు మనః పూర్వకంగా వేడుకున్నారు (1 కొరింథీయులకు 16:22; ప్రకటన 22:20).

3. సమాధానకరమైన వ్యక్తులు (14 వ.).

4. ఎదుగుతూ, అభివృద్ధి చెందుతున్న వ్యక్తులు (18 వ.).

ముగింపు

A. నీవు క్రైస్తవుడవు కానిచో లేదా నమ్మకమైన క్రైస్తవుడవు కానిచో, ప్రభువు తన రాకడను ఆలస్యం చేస్తుంది నీవు లోబడాలని మరొక తరుణం నీకు యిచ్చేందుకే. ఆయన నిన్ను ప్రేమిస్తూ నీకు మరొక తరుణం దయచేస్తున్నాడు (9 వ.)! నీవు మారుమనస్సు పొంది రాగలిగితే నీవు నేడు రక్షింపబడవచ్చు (లూకా 13:3; అపొస్తలుల కార్యములు 17:30; 2:38; 8:22, 23)!

B. "రానున్న ఆ దినం కొరకు నీవు ఆయత్తమా?" అని మనం పాడే పాటలోని మాటలను గమనించు.